RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 301 | శనివారం 18 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బిట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. బీజేపీ దేశ ప్రజలను మరోసారి మోసం చేసిందని కవిత మండిపడ్డారు. అన్నీ తెలిసే బీజేపీ ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజనను మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడం వల్ల ప్రతిపక్షాలు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తాయని అధికార పార్టీకి ముందే తెలుసని అన్నారు.

అయినప్పటికీ ఈ బిల్లులను కలిపి తీసుకువచ్చిందని అన్నారు. తమకు అవసరమైన సంఖ్యాబలం లేదని తెలిసినప్పటికీ ప్రభుత్వం ఈ బిల్లును హడావుడిగా ప్రవేశపెట్టిందని ఆరోపించారు. భారత మహిళల భావోద్వేగాలను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకుందని ధ్వజమెత్తారు. మహిళలందరూ ఈ మోసాన్ని గుర్తించి, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఒక మహిళ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్నారని, కాబట్టి బీజేపీ పతనాన్ని అక్కడి నుంచి ప్రారంభించాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని దీని ద్వారా నిరూపితమైందని అన్నారు. బీజేపీ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆడబిడ్డలు కూడా బీజేపీ చేసిన మోసాన్ని గుర్తించాలని అన్నారు. బెంగాల్‌లోని మీ స్నేహితులు, సన్నిహితులకు మమతా బెనర్జీకి ఓటు వేసి గెలిపించాలని చెప్పాలని కోరారు.



# లోక్ సభలో మహిళా బిల్లు వీగిపోవడానికి పూర్తి బాధ్యత బీజేపీదే: కేటీఆర్

### -డీలిమిటేషన్ అంశాన్ని ముడి పెట్టడంతోనే వీగిపోయిందన్న కేటీఆర్
### -బీఆర్ఎస్ సహా అన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్లకు సానుకూలమేనని వెల్లడి
### -బీజేపీ రాజకీయంతోనే బిల్లు వీగిపోయిందని విమర్శ
### -ఇప్పటికైనా డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు తేవాలని సూచన

లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ పన్నిన కుటిల రాజకీయాల వల్లే దేశంలోని మహిళా లోకానికి దక్కాల్సిన రిజర్వేషన్లు వెంటనే దక్కకుండా పోయాయని మండిపడ్డారు.

బీఆర్ఎస్ సహా దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు పలికినప్పటికీ, బీజేపీ కావాలనే డీలిమిటేషన్ పేరుతో చిక్కుముళ్లు తెచ్చిపెట్టి బిల్లు విఫలమయ్యేలా చేసిందని ఆరోపించారు. మహిళా సాధికారతపై బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి నేటి పరిణామాలతో తేలిపోయిందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అనవసరంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంతో ముడిపెట్టడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని మండిపడ్డారు.

ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లతోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేసి ఉంటే ఎటువంటి సమస్య వచ్చేది కాదని, కానీ మహిళల రిజర్వేషన్ల అంశాన్ని ముడిపెట్టి దేశ మహిళల భుజాల మీద నుంచి దక్షిణాది రాష్ట్రాల గొంతు కోయాలని బీజేపీ చూసిందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను, డీలిమిటేషన్ పర్యవసానాలను పట్టించుకోకుండా మొండిగా ముందుకు పోవడంతో ఒక చారిత్రక అవకాశం జారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**బీజేపీ రాజకీయ స్వార్థానికి మహిళలు బలి**

మహిళా రిజర్వేషన్ల పేరుతో బీజేపీ ఆడిన నాటకాన్ని దేశ ప్రజలు కళ్లారా చూశారని కేటీఆర్ అన్నారు. కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం మహిళలను వాడుకుని, ఇప్పుడు వారిని వెన్నుపోటు పొడిచిన పార్టీగా బీజేపీ చరిత్రలో నిలిచిపోతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా బీజేపీ తన నిజాయతీని నిరూపించుకోవాలంటే, డీలిమిటేషన్ నిబంధన లేకుండా కేవలం మహిళా రిజర్వేషన్ల కోసమే ఒక కొత్త బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల నుంచే దాన్ని అమలు చేయాలని అన్నారు.

దేశంలోని అనేక పార్టీలు డీలిమిటేషన్ అనే అంశం అత్యంత సంక్లిష్టమైనదని చెప్పాయని తెలిపారు. ప్రస్తుత విధానంలో దక్షిణ భారతదేశానికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గడం ప్రమాదకరమని స్పష్టంగా చెప్పిన విషయాన్ని బీజేపీ గుర్తించాలని అన్నారు. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని డీలిమిటేషన్ అంశంపై విస్తృతమైన చర్చ, సంప్రదింపులు చేపట్టాలని సూచించారు.డీలిమిటేషన్ అంశంపై మొండిగా ముందుకుపోవడం కుదరదనే విషయం ఈరోజు లోక్ సభలో జరిగిన పరిణామాలను బట్టి బీజేపీ తెలుసుకోవాలని అన్నారు. దీనితో పాటు తెలంగాణ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల పెంపు అనేది మా రాష్ట్ర హక్కు అని కేటీఆర్ అన్నారు.జమ్ము కశ్మీర్, అసోంలో దేశవ్యాప్త డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా సీట్ల పెంపు చేపట్టిన కేంద్రం, తెలంగాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. మహిళా బిల్లుతో, దేశవ్యాప్త



డీలిమిటేషన్ అంశం సంబంధం లేకుండా, తెలంగాణ అసెంబ్లీ సీట్లను 2028 లోపు పెంచేలా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రత్యేక బిల్లు తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మీకు మహిళల ఉసురు తగులుతుంది:

### - విపక్షాలపై అమిత్ షా ఫైర్



మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భవిష్యత్ ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని, వారి ఉసురు మీకు తగులుతుందని హెచ్చరించారు. బిల్లును తిరస్కరించడం మహిళలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. బిల్లు వీగిపోయిన అనంతరం గెలిచామంటూ నినాదాలు చేయడం అత్యంత హేయమైన చర్య అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ఇది తిరస్కరణకు గురైంది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కావడంతో ఇది వీగిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓటింగ్ సమయంలో సభలోనే ఉన్నారు.ఈ పరిణామంపై అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు మహిళా వ్యతిరేక వైఖరితో బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల దక్షిణ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని ఆయన స్పష్టం చేశారు.

## స్వచ్ఛాంధ్రపై సీఎం చంద్రబాబు సమీక్ష...

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమ పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు.

మున్సిపాలిటీల్లో అవసరమైన చోట కొత్తగా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని సీఎం సూచించారు. ఇంటింటికీ వెళ్లి 100 శాతం చెత్త సేకరణ జరగాలని, సేకరించిన చెత్తను శాస్త్రీయంగా శుద్ధి చేసే ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్దేశించారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో తడి, పొడి చెత్త నిర్వహణ, పరిశుభ్రమైన వంటగదుల నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు, నెట్ జీరో సాధన, పచ్చదనం పెంపు వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పి. నారాయణ, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ కమిషనర్ సంపత్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ కృష్ణతేజ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మహిళా బిల్లును వ్యతిరేకించి ఏం సాధించారు?: జగన్

మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించిన పార్టీలు తాము ఏం సాధించాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల మహిళలకు, దక్షిణ భారత రాష్ట్రాలకు ఏకకాలంలో అన్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2026కు మూడింట రెండొంతుల మెజారిటీ లభించని నేపథ్యంలో జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. 2026 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) చేపడితే దక్షిణ రాష్ట్రాల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు."ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అసలు వాళ్లు ఏం సాధించారు? వాస్తవ పరిస్థితి చూస్తే, దక్షిణాది రాష్ట్రాల సంఖ్యాబలం (సీట్లు) తగ్గిపోతుంది, మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా వాయిదా పడింది. దీనివల్ల దక్షిణాదికి న్యాయం జరగలేదు, మహిళలకూ న్యాయం అందలేదు.ఒకవేళ 2026లో జనాభా లెక్కలు తీస్తే, దక్షిణాది పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. కుటుంబ నియంత్రణ విషయంలో ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించినందుకు దక్షిణాది రాష్ట్రాలను మరింతగా శిక్షించినట్లు అవుతుంది. జనాభాను నియంత్రించిన పాపానికి మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ఎంతవరకు సమంజసం? ఇది దక్షిణాదిపై చూపిస్తున్న వివక్ష కాదా? రాజకీయ పార్టీలు ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కావడం లేదు" అని జగన్ ట్వీట్ చేశారు



RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
శనివారం 18 ఏప్రిల్ 2026

# యాసంగి బాయిల్డ్ రైస్ సేకరణకు కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి

## -30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ సేకరణకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 17:'
యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు తెలంగాణ అనుకూలమని వారు వివరించారు.గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంగా చూపుతున్నాయని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో ఈ అంశాలపై చర్చించారు.

దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా సరఫరా పెంచాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ అధికారులు సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని వివరించారు.

యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలమని, అందువల్ల మొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

ఇక 201415 వర్షాకాలం పంటకు సంబంధించిన అదనపు లెవీ సేకరణ బకాయిలు రూ. 1,468.94 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. దేశంలో వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, సేకరణ అనంతరం 48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖపై ఉన్న ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పాత బకాయిలను త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణ కోసం పోషకాహార బియ్యం (ఎఫ్ఆర్‌కే)ను పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్ పరిధిలో మళ్లీ పంపిణీ



ప్రారంభించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు

# మలక్ పేట నూతన సీఐని కలిసిన : చిప్పలపల్లి యాదగిరి







హైదరాబాద్ : మలక్ పెట్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బదిలీపై డబీరపుర్ పోలీస్ స్టేషన్ నుండి ఇక్కడికే వచ్చిన మలక్ పెట్ ూాసూ కుంభం నరసింహను దీ=ూ పార్టీ యువజన రాష్ట్ర నాయకులూ చిప్పలపల్లి యాదగిరి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి , పూలమొక్కను బహూకరించి ,శాంతి భద్రతలు కాపాడటంలో పోలీస్ పాత్ర కీలకం అన్నారు , ఈ కార్యక్రమంలో హైద్రాబాధ్ ఎస్టేట్ చీఫ్ ఎడిటర్ లక్మి నారాయణ , యాదగిరి , చిప్పలపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఉచిత విద్యను అందించండి

## -తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ

హైదరాబాద్, ఏప్రిల్ 17: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బేటి బచావో.. బేటి పడావో పథకం ద్వారా మహిళలకు ఉచిత విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. శు క్రవారం కాచిగూడలో విద్యార్థినీలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సరే.. మంత్రివర్గంలో 33 శాతం మహిళలకు చోటు కల్పించాలని అన్నారు. నామినేటేడ్ పదవులు, పార్టీల అధ్యక్షపదవులు, ఉద్యోగాల్లో 33శాతం అవకాశాలు ఇవ్వాలని, అప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. కేవలం రాజకీయ లబ్దికోసమే మహిళా బిల్లు అంటే మహిళలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఏదని, సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. పేదరికంతో ఉన్నత విద్యను అభ్యసించలేక ఎంతో మంది విద్యార్థినీలు చదువును మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఎంత వరకు చదువుకుంటే అంత వరకు. ఏది చదువుకుంటే అందులో ఉచిత విద్యను అందించాలని అప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నేతలు, విద్యార్థినీలు మహేశ్వరి, దివ్యజ్యోతి, గాయాత్రి, లావణ్య, హారిక, ప్రణీత, శ్రీవర్షిని, తదితరులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్‌లో భారీ మౌలిక సదుపాయాల ఆవిష్కరణ, శాస్త్రిపురం ఆర్ఓబీ ప్రారంభం

## -హైదరాబాద్ అభివృద్ధికి కొత్త దిశ, శాస్త్రిపురం ఫ్లైఓవర్, నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 17:-
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. శాస్త్రిపురం ప్రాంతంలో సుమారు 71 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి ప్రజలకు అంకితం చేశారు.

అదే సందర్భంగా ఫలక్‌నూమా బస్ డిపో నుంచి మైలార్ దేవ్‌పల్లి వరకు 490 మీటర్ల పొడవుతో నిర్మించిన నాలుగు లేన్ల రహదారిని కూడా ప్రారంభించారు. ఈ రహదారి ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్‌ను పాత నగరంగా కాకుండా అసలైన నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను విస్తరిస్తూ, నగరాన్ని దేశంలోనే ప్రముఖ మెట్రోపాలిటన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు





కొనసాగుతున్నాయని వివరించారు.

ప్రభుత్వం భారీ నిధులను కేటాయిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నగరాభివృద్ధి వేగంగా కొనసాగుతోందని చెప్పారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా కూడా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో చోటుచేసుకున్న లోపాలను సవరించుకుంటూ, ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రహమత్ బేగ్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ రత్నాకర్, అధికారులు మోహన్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా ఇంటికి చేరండి

## -మంచిర్యాల డీసీపీ భాస్కర్



హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల
అరైవ్ అలైవ్ కార్యక్రమ షెడ్యూల్‌లో భాగంగా, మంచిర్యాల జిల్లా మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత, గోల్డెన్ అవర్ సీపీఆర్‌పై ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, వైద్య నిపుణులు ముఖ్య



అతిథులుగా హాజరై, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల బాధ్యతపై ముఖ్యమైన సూచనలు చేశారు. వైద్య నిపుణులు సీపీఆర్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించి, ప్రజలకు మరియు డ్రైవర్లకు శిక్షణ అందించారు. ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. డ్రైవర్లు, ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రమాదం జరిగినప్పుడు బాధితులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడటంలో సీపీఆర్ ప్రాముఖ్యతను వివరించారు. గుండె ఆగిపోయినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు ప్రాణ విలువపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వినూత్నంగా యమధర్మరాజు చిత్రగుప్తుడి వేషధారణలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి స్పష్టంగా వివరించారు. డీసీపీ చేతులమీదుగా రోడ్ సైడ్ షాప్ కీపర్స్, డ్రైవర్ కి ఫస్ట్ ఏయిడ్ కిట్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్స రమేష్, సర్కిల్ ఎస్ఐలు ఆంజనేయులు, గంగారం శ్రీధర్ నరేష్ , డాక్టర్ సిద్ధార్థ, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2లోపు పీఆర్‌సీ అమలు చేయాలంటూ ఉద్యోగుల గళం

## -ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జేఏసీ హెచ్చరిక

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 17:-
తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ఆందోళన కార్యక్రమాలను ప్రారంభించింది. జిల్లాలోని మండలాలు, డివిజన్లు, జిల్లా కేంద్రాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసనలు నిర్వహించారు.

పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు అయ్యి చాలా కాలం గడిచినా నివేదిక వెలువడకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే నివేదికను ప్రకటించి 51 శాతం ఫిట్‌మెంట్‌తో జూన్ 2లోపు కొత్త వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 13 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు.

ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం కొత్త ఆరోగ్య పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చి, నగదు రహిత వైద్యం అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారికి పాత పెన్షన్ వెంటనే వర్తింపజేయాలని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధానంగా నాలుగు డిమాండ్లతో పాటు మరిన్ని పెండింగ్ అంశాలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసింది. లేదంటే తదుపరి దశలో మరింత తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లపై మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, గోపాల్ నాయక్, పూర్ణచందర్, శాంతి శ్రీ, సైదమ్మ, రాకేష్, యశ్వంత్, అనిత, అలివేలు, రమేష్, వెంకటస్వామి, రంగయ్య, మసూద్ అలీ, నరసింహ, విశ్వనాథం, సుధాకర్, నరసయ్య, గాలయ్య, శ్రీనివాస్,





చంద్రశేఖర్, జీవన్, కృష్ణారెడ్డి, జగన్మోహన్, రాఘవేందర్, శేఖర్ రెడ్డి, పాండు, యాదగిరి, రాములు, రాజు, బాలకృష్ణ, గోవర్ధనాచారి, చంద్రయ్య, లక్ష్మయ్య, డేవిడ్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
శనివారం 18 ఏప్రిల్ 2026

# ఫార్మాసిటీ వివాదం ఉత్కంఠకు దారి, మేడిపల్లిలో హైటెన్షన్, బీఆర్ఎస్ నేతల అరెస్టులు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 17;–
ఇబ్రహీంపట్నం: ఫార్మాసిటీ అంశంపై మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మధ్య నెలకొన్న ఆరోపణలుప్రత్యారోపణలు యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీశాయి. శుక్రవారం ఉదయం గ్రామంలో భారీగా పోలీసులను మోహరించడం పరిస్థితుల తీవ్రతను స్పష్టం చేసింది. ఫార్మాసిటీ భూవివాదాల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా, మాజీ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, ఎవరైనా ఆధారాలతో నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. అదే సమయంలో ఎమ్మెల్యే చేసిన కబ్జాలపై తాను వివరాలు బయటపెడతానని తెలిపారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు శుక్రవారం ఉదయం మేడిపల్లిలో హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మేడిపల్లికి చేరుకున్నారు. వారు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులు జోక్యం చేసుకుని ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని



కందుకూరు పోలీస్ స్టేషన్‌కు తరలించగా, మరికొందరిని ఇబ్రహీంపట్నం, మంచాల ప్రాంతాల పోలీస్ స్టేషన్లకు పంపించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రశాంత్ కుమార్ రెడ్డి, తమపై చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు తాము ప్రజల మధ్య చర్చకు సిద్ధమయ్యామని, అయితే ఎమ్మెల్యే మాత్రం హాజరుకాకుండా తప్పించుకున్నారని విమర్శించారు. ఫార్మాసిటీ భూముల వ్యవహారంలో తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని స్పష్టం చేశారు. ప్రజల సమక్షంలోనే నిజానిజాలు తేల్చుకుందామని మరోసారి సవాల్ విసిరారు.
ఇక అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు యాచారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ నాయకత్వంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ పరిణామాలతో ప్రశాంతంగా ఉన్న యాచారం మండలంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డి, రాజు నాయక్, బద్రీనాథ్ గుప్తా, బహదూర్ నాయక్, కాజు మహ్మద్, హబీబుద్దీన్, ఎండి షమీం, జుట్టు శ్రీశైలం, కాసాని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ భూ వివాదం ఇబ్రహీంపట్నంలో రాజకీయ ఉద్రిక్తత



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 17:–
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఫార్మాసిటీ భూముల అంశం రాజకీయంగా ఉద్రిక్తతలకు దారితీసింది. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి, ఫార్మాసిటీ భూముల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేయగా, దీనికి మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.
తాను ఎలాంటి అవినీతి చర్యలకు పాల్పడలేదని స్పష్టం చేసిన ఆయన, ధైర్యం ఉంటే ఫార్మాసిటీ రైతుల సమక్షంలో మేడిపల్లిలో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యేకు సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శు క్రవారం బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి మేడిపల్లి వెళ్లేందుకు సిద్ధమైన సమయంలో, పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా మాజీ ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలోనే నిర్బంధించారు.
దీనికి నిరసనగా బిఆర్ఎస్ శ్రేణులు సాగర్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దీంతో ట్రాఫిక్ కొంతసేపు అంతరాయం కలిగింది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫార్మాసిటీ భూముల విషయంలో రైతుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని తెలిపారు. తనపై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తే రాజకీయాలను విడిచిపెడతానని, లేకపోతే ఆరోపణలు చేసినవారే బాధ్యత వహించాలని అన్నారు.
అలాగే, గత ప్రభుత్వ కాలంలో జారీ చేసిన జీవోలు, ప్రొసీడింగ్స్ ఆధారంగా ప్రారంభమైన పనులను ప్రస్తుతం తానే చేసినట్లుగా చెప్పుకోవడం తగదని వ్యాఖ్యానించారు. స్థానికంగా భూముల వ్యవహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిపై త్వరలోనే ప్రజలకు వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. తమపై తప్పుడు ప్రచారం జరిగితే సహించబోమని, చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి

## : మెదక్ నియోజకవర్గ ఇంచార్జీ కంటా రెడ్డి తిరుపతి రెడ్డి

మెదక్,ఏప్రిల్17:(హైద్రాబాద్ ఎస్టేట్): విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మెదక్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు 10వ రోజైన శు క్రవారం రోజు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ జెఏసి) పిలుపు మేరకు ఆర్టిజన్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఆర్టిజన్ల సమ్మెకు మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జీ కంటా రెడ్డి తిరుపతి రెడ్డి హాజరై సంఘీ భావం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ ల డిమాండ్లూ న్యాయపరమైనవేనని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క యూనియన్ నాయకులతో చర్చలు జరిపి మీకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎండనక, వాననక, రాత్రింబవళ్ళు కష్ట పడి పనిచేసేది మీరైతే, ఉన్నతాధికారులు ఏసిలలో పడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రూ.30వేలతో బతుకులు నెట్టుకు రావటం చాలా చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి,మెదక్ పట్టణ అధ్యక్షులు మామూళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ గౌస్ ఖురేషి,కల్వకుంట్ల సర్పంచ్ కొండలు రెడ్డి, మాజీ ఎంపీపీ అంజన్న,సతీష్ రావు,చందుగౌడ్,సాంగు స్వామీ,చిన్నశంకరంపేట మండల వైస్ ప్రెసిడెంట్ బాగా రెడ్డి,మెదక్ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లాలు నాయక్,మందాపూర్ మాజీ సర్పంచ్ సుధాకర్,మాజీ కౌన్సిలర్ జయరాజు, గోపనీ సాయి,మహిళా ఆర్టిజన్లు సుమలత, జ్యోతి,ప్రణీత, నాగమణి,జెఏసి నాయకులు జంగం శరత్,పృథ్వీ గౌడ్,ప్రదీప్ గౌడ్, శ్రీశైలం,శ్రీనివాస్,బి.చంద్ర భానప్ప,బి.సంపత్ కుమార్, పాపయ్యోల రమేష్, వై.సంగమేశ్వరరెడ్డి,నాగరాజు, వెంకటచారీ,రాజుగౌడ్, మొగులయ్యా,బుస్ససత్యం గుప్తా,పోలశ్రీనివాస్,రమావత్ హరినాయక్,ఉపేందర్, రమావత్ గోపాల్ నాయక్, రమావత్ పూల్యా నాయక్,వై.జైపాల్ రెడ్డి,యూసుఫ్,కిషన్,అశోక్, మోహన్,పరశు రామ్,నర్సింలు,సుధాకర్,సాయిలు,యాదగిరి, సూర్య రమేష్,శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్, గంగారం,ప్రవీణ్,మఠం సంగమేశ్వర తదితరులు పాల్గొన్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా మెదక్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు కార్మికులు




వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి తమ తమ నిరసనను వ్యక్తం చేశారు.



# అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం

## భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 17: ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భజరంగ్‌సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. పవిత్రమైన అమవాస్య సందర్భంగా శుక్రవారం కోఠి రాణి పార్కు, నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నవగ్రహ హోమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నార్తులకు, నిరుపేదలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించేందుకు భజరంగ్ సేన అందుబాటులో ఉంటుందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పదిమందికి పంచి పెట్టడమే మహాదానమని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ప్రభు, నందు, శ్రీనివాస్ సంఘం, కొండారెడ్డి, భక్తులు. తదితరులు పాల్గొన్నారు. అన్నదాతలకు భక్తులు దైవ ఆశీస్సులతో పాటు ఆశీర్వాదం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహా కుంభాభిషేకం రెండవ రోజు -గోవాడ లో కోటి కుంకుమార్చన

## -సామూహిక లలితా సహస్రనామ పారాయణము:-

రేపల్లె హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
పవిత్రచైత్ర మాస అమావాస్య శుక్రవారం పురస్కరించుకొని శ్రీ పార్వతీ సమేత బాలకేతేశ్వర స్వామి దేవాలయం గోవాడ మహా కుంభాభిషేకంలో భాగంగా కోటి కుంకుమార్చన సామూహిక లలితా సహస్రనామ పారాయణము , ఆలయ అర్చకులు చావలి శ్రీధర్ శర్మ స్వామివారికి అభిషేకాలు పార్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజ పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వేదాంతం సునీత మాట్లాడుతూ చైత్ర మాస అమావాస్య రోజున ఇంతమంది వేద పండితులతో వందల మంది మహిళా తల్లులతో అమ్మవారి స్తోత్రాలతో కోటి కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణము చేయడం వలన లోక శాంతి సకల శుభాలు కలుగుతాయి అన్నారు అమ్మ దయ ఆ జగన్మాత పరాశక్తి పరమేశ్వరి యొక్క నామాలను సహస్రనామాలు గా ఇంతమంది మహిళలు ఈ క్షేత్రంలో పారాయణ చేయడం మనకు శక్తి లభిస్తుందన్నారు. గోవాడ దేవస్థానం ఆలయ చైర్మన్ పావులూరి రమేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి మంతెన విటల్ శ్రీనివాస్ వర్మ, జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమ శంకరరావు, తమ్మన సాంబశివరావు చింతల మురళీకృష్ణ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్త సమాజాల వారు, ద్రాస సాహిత్య ప్రాజెక్టు హరే శ్రీనివాస భజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం...

## ..మంత్రి సోదరుడు టిడిపి నేత శివప్రసాద్

రేపల్లె హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి.
మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని టిడిపి సీనియర్ నేత అన గాని శివప్రసాద్ అన్నారుప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకే టిడిపి ప్రజా దర్బార్ ప్రతి శు క్రవారం రేపల్లె టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ..టిడిపి రేపల్లె కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా దర్బార్ లో శివ ప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి భూ సమస్యల పరిష్కారం పెన్షన్లు ఇళ్లస్థలాల కోసం వినతులు స్వీకరించారు ప్రజలు ఇచ్చిన అర్జీలను మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధర్ రావు తెలుగు యువత రేపల్లె నియోజకవర్గం అధ్యక్షులు కొనసాని రాము పార్టీ కార్యాలయ కార్యదర్శి ఇంచార్జి జీవి నాగేశ్వరరావు ఐ టి డి పి రేపల్లె నియోజకవర్గం అధ్యక్షులు బి సూర్యరాజు మంత్రి పిఏ ఎం సుబ్బారావు టిడిపి నాయకులు వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం నాలుగో వార్డ్ టిడిపి అధ్యక్షులు ఎన్.వి. ఉమామహేశ్వరరావు

# మే ఒకటి నుంచి ఇంటి జాబితా..... జనాభా గణన.... ప్రజలు సహకరించాలి

## - రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు

రేపల్లె హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
రాష్ట్రంలో జనగణంలో భాగంగా ఇంటి జాబితా ఇంటి గణన కార్యక్రమం మే ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు రేపల్లె పట్టణంలో నిర్వహిస్తున్నారని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు తెలిపారు ప్రజలు వివరాలు సక్రమంగా అందించి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు స్వీయ గణన ఏప్రిల్ 16 నుంచి 30వ తేదీ వరకు ఉండగా ఆన్లైన్లో నమోదు సౌకర్యం ఉందని ఆయన తెలిపారు మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18 55 సంప్రదించాలని ఆయన కోరారు పట్టణ ప్రజలు అధికారులకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు

# అగ్ని ప్రమాదాలపై విద్యా సంస్థలలో అవగాహన

రేపల్లె హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
అగ్ని ప్రమాదాల వారోత్సవంలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం నాడు రేపల్లె అగ్నిమాపక కేంద్ర అధికారి వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్నంలోని రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థులకు సిబ్బందికి ఫైర్ సిబ్బంది డెమోలు ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు అన్నారు ప్రమాదం జరిగితే ప్రాణ ఆస్తి నష్టాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు పట్టణ ప్రధాన కూడలిలో ప్రతిరోజు ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు కరపత్రాలు అందజేసి చైతన్య పరుస్తున్నామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం డిమాండ్

మంత్రాలయం హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 17: మండలంలో నిత్యం వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వామపక్ష పార్టీలు సిపిఐ మంత్రాలయం నియోజకవర్గం భాస్కర్ యాదవ్ సిపిఎం మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్ జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మిగనూరు నుంచి తుంగభద్ర వరకు ఫోర్ లైన్ హైవే రోడ్డు ఉండడం వల్ల వాహనదారులు నిబంధనలను ఉల్లంఘించి ఇష్టం వచ్చినట్లు వాహనాలను స్పీడుతో నడపడం వల్ల డ్రైవింగ్ పై నిర్లక్ష్యం ఉండడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు అన్నారు ఈనెల 16 వ తేది మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామం మంత్రాలయం రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదం 8 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోగా కర్నూల్ లో చికిత్స పొందుతూ మరో ప్రాణం పోయింది దేశవ్యాప్తంగా అందరిని కలిసి వేసింది ఎక్కడి నుంచో వివిధ రాష్ట్రాల నుంచి మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకుందాం అని వచ్చి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు చిలకల డోనా



ఊరి బయట జరిగిన యాక్సిడెంట్ పై తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలి అలాగే మంత్రాలయం పీఠాధిపతులు ప్రత్యేకంగా ఆ ఘటనను దృష్టిలో పెట్టుకుని యాక్సిడెంట్ కి గురి అయిన క్షతగాత్రుల. కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు రవాణా సంస్థ అధికారులు పోలీసులు ఈ రోడ్డు భద్రతపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు కాపాడాలి అలాగే ప్రతి ఒక్క వాహనానికి ఎల్ఈడి బల్బులు తీసివేయాలి ప్రతి వాహనదారులు డిప్పుసిస్టం పాటించాలి 18 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే డ్రైవింగ్ చేయాలి రోడ్డు భద్రత కోసం అక్కడక్కడ క్రాసింగ్ దగ్గర సిగ్నల్ లైట్స్ ను ఏర్పాటు చేయాలి అక్కడక్కడ రోడ్డుపై డివైడర్లను ఏర్పాటు చేసి యాక్సిడెంట్లు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది



## కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో పారామెడిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ముందుండి సేవలు అందిస్తున్న కమ్యూనిటీ పారామెడిక్స్ సేవలను అభినందిస్తూ, ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భాస్కరరావు, మండల అధ్యక్షులు రుద్రపంక్తి మల్లికార్జున రావు, పాతపట్నం ఏరియా కమిటీ ప్రెసిడెంట్ కాళ్ల సింహాచలం మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా శక్తికి బీజేపీ బలమైన మద్దతు

### పత్తికొండ మహిళ మోర్చా సమావేశంలో మహిళా రిజర్వేషన్‌కు ఘన స్వాగతం....

### మహిళలకు 33% రిజర్వేషన్ పై బీజేపీ హర్షం....

పత్తికొండహైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

పత్తికొండ:భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పత్తికొండ మండల బిజెపి అధ్యక్షులు కరణం నరేష్ అధ్యక్షతన పత్తికొండ మహిళ మోర్చా నాయకురాళ్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు రామాంజినమ్మ మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి దృఢ సంకల్పంతోనే ఈ బిల్లుకు కేంద్రంలోని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్టీలు అన్నీ కూడా ముక్తకంఠంతో ఆమోదం తెలిపేందుకు సిద్ధమైన శుభ తరుణంలో దేశం నవభారత్ నిర్మాణంలో ముందడుగు వేయాలంటే మహిళలు అత్యంత శక్తిసామర్థ్యాలు కలవారని గుర్తించడం శుభ సూచకం అని అన్నారు.



ఇది మహిళా మణులందరికీ తొలి అడుగని, చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుందని, నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యం బలపడుతుందని, 'నవ భారత నిర్మాణం' దిశగా ఇది కీలక అడుగు అవుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ నాయుడు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బ్రహ్మయ్య,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, బిజెపి మహిళా మోర్చా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ లలిత గారి ఆధ్వర్యంలో.కళాకారుల బృందం చేత బాల్య వివాహాల నుండి జరిగే నష్టాల గురించి ప్రజలకి అవగాహన కార్యక్రమం

పత్తికొండ హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి



పత్తికొండ:పత్తికొండ పట్టణంలో ఈరోజు అనగా 17 ఏప్రిల్ 2026వ తేదీన సిడిపిఓ లలిత గారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి కళాజాత బృందం వారిద్వారా అవగాహన కార్యక్రమం జరపడం జరిగినది బాల్య వివాహం చేయడం వల్ల జరిగే దుష్ప్రభావాల గురించి వివరించడానికి బాల్య వివాహ విముక్తి రథం ద్వారా కళాజాత బృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి పాటలు పాడుతూ నాటక రూపంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది, అలాగే మహిళలపై జరిగే నేరాల గురించి వారి రక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగినది కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీ పులి శేఖర్ పత్తికొండ టౌన్ సి ఐ శ్రీ జయన్న , డి సి పి ఓ మేడం శారద పిఓఎస్ఐసి దీపరాణి ఎల్ సి పి ఓ శ్రీలక్ష్మీ పి ఓ ఐ సి పద్మఐసిడిఎస్ సూపర్వైజర్స్ త్రివేణి అంగన్వాడి టీచర్స్ మరియు అంగన్వాడి హెల్పర్స్ పాల్గొనడం జరిగినది.?

## బాలక్ రామ్ మందిరం నిర్మాణానికి రూ.25,000 విరాళం

– విజయనగరం: పట్టణంలోని బాలక్ రామ్ మందిరం నూతన నిర్మాణానికి జిల్లా వాసవి ఫౌండేషన్ అధ్యక్షులు మండవిల్లి వెంకట రాజు (ఎం.వి.ఆర్) రూ.25,000 విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మందిర ట్రస్ట్ చైర్మన్ కుసుమంచి సుబ్బారావు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి ముందుకొచ్చిన దాతలకు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మండవిల్లి పైడిశెట్టి, సుగుణవతి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా వారి కుమారులు మండవిల్లి బంగారురాజు, మండవిల్లి సత్యనారాయణమూర్తి, మండవిల్లి వెంకటరాజు, మండవిల్లి రామాంజనేయమూర్తి ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో బాలక్ రామ్ మందిరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజం కలిసికట్టుగా ముందుకు వస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు

# పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి




**- ప్రతీఇంటా ఒక పారిశ్రామికవేత్త ఉద్భవించాలి**

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపు**

విజయనగరం:హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని పారిశ్రామికాభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఆకాంక్షించారు. ర్యాంప్ పథకంలో భాగంగా స్థానిక మహారాజా కోటలోని ఆనందగజపతిరాజు ఆడిటోరియంలో 'లఘు ఉద్యోగ్ భారత్' ఆధ్వర్యంలో ఎపి ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శుక్రవారం ప్రారంభమైన రెండు రోజుల వెండార్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ఎదగాలని కోరారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకొనేవారికి అవగాహన కల్పించడానికి, శిక్షణ ఇవ్వడానికి, ఉత్పత్తి, మార్కెటింగ్ అవకాశాలపట్ల ఒక ప్రణాళికలను రూపొందించుకోవడానికి ఇటువంటి సదస్సులు దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీఇంటా ఒక పారిశ్రామికవేత్త ఉద్భవించాలన్నది గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్ష అని చెప్పారు. తద్వారా జిడిపి పెరగడంతోపాటు, ప్రజల తలసరి ఆదాయం కూడా గణనీయంగా వృద్ధి చెందుతుందని అన్నారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపన ద్వారా జిల్లా ఆర్థిక ముఖచిత్రం మారుతుందని, యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదగాలని ఈ సదస్సు దిశానిర్దేశం చేశారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ప్రతీ ఇంటా ఒక పారిశ్రామికవేత్తతోపాటు, ఒక ఉద్యోగి కూడా రావాలన్నది తమ అభిమతమని పేర్కొన్నారు. దీనివల్ల ప్రతీకుటుంబానికి సాధికారత సిద్దిస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. భోగాపురం విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానుందని, ఇది ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పంటలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేసుకోవచ్చునని సూచించారు. పారిశ్రామిక వేత్తగా మారడంవల్ల తమకే కాకుండా, తమతోపాటు మరికొంతమందికి ఉపాధి కల్పించే అవకాశం దొరుకుతుందని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. సదస్సులో పరిశ్రమలశాఖ జిఎం ఎంవి కరుణాకర్, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, ఏపిఎంఐపి పిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, సిఐటిడి డిప్యూటీ డైరెక్టర్ వెంకటకృష్ణ, ఎల్‌యుబి జాతీయ కమిటీ సభ్యులు ఏకె బాలాజీ, ఎన్ఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ టి.కామేశ్వరి, ఎంఎస్ఎంఈ డిఎఫ్ఓ ఏడి డివిఎస్ఆర్ మూర్తితో పాటు పెద్ద సంఖ్యలో ఔత్సాహికులు పాల్గొన్నారు.

## 'ఇళ్ల గణన' పక్కాగా వివరాలు నమోదు చేయాలి- తహశీల్దార్ కె శ్రీకాంత్

నెల్లిమర్ల :హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణలో భాగంగా వచ్చే నెల 1వ తేదీ నుండి మొదటి దశగా ఇళ్ల గణన చేపట్టనున్నట్లు తహశీల్దార్ కె. శ్రీకాంత్ వెల్లడించారు. శుక్రవారం నెల్లిమర్ల సి.కె.ఎం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బందికి నిర్వహించిన మూడు విడతల శిక్షణ తరగతులు ముగిశాయి.

**ఈ సందర్భంగా తహశీల్దార్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు:**

సిబ్బంది ప్రతి గ్రామం, నగర పంచాయతీ పరిధిలోని పూరిళ్లు, పెంకుటిళ్లు, డాబాలను స్వయంగా పరిశీలించాలన్నారు. ఇళ్లతో పాటు త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతుల వివరాలను ఖచ్చితంగా సేకరించాలని సూచించారు. మొదటి దశ ఇళ్ల గణన పూర్తయిన తర్వాత, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రెండవ దశగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమవుతుందన్నారు. ఈ వివరాలన్నీ 'సెన్సస్ ఆఫ్ ఇండియా' వెబ్‌సైట్‌లో నేరుగా నమోదవుతాయి కాబట్టి, సిబ్బంది ఎంతో అప్రమత్తంగా ఉండి ఎటువంటి తప్పులు లేకుండా వివరాలు సేకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ సైలాడ జనార్ధన రావుతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఎవరికైనా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకుని, ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.



# నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ విక్రయం పలువురి అరెస్టు... మిగతా నిందితులు పరారు...

కీసర( హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
ఏప్రిల్ 17. తక్కువ సమయంలో అధికంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో ఏకంగా ఒక ప్లాటుకు సంబంధించిన నకిలీ పత్రాలను సృష్టించి ఆ ప్లాట్ ను విక్రయించి ఒక పెద్ద స్థాయి రియల్ ఎస్టేట్ మోసం కేసు నమోదు అయిందని కీసర సీఐ అర్కపల్లి ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపల్లి గ్రామం, దయానంద నగర్ ఆఫీసర్స్ కాలనీలో ఉన్న ప్లాట్ నెం. 235 సర్వే నంబర్లు 263/పార్ట్ 264, విస్తీర్ణం 200 చదరపు గజాలుపై ఒక పెద్ద స్థాయి రియల్ ఎస్టేట్ మోసం కేసు నమోదు చేయబడిందని అన్నారు.

అట్టి ప్లాట్ కి అసలైన ఓనర్ గంగాధర వీరయ్య కాగా అతని కూతురు లీలావతి కి గిఫ్ట్ డీడ్ చేశాడు.

కానీ వీరయ్య తన ఒరిజినల్ డాక్యుమెంట్ పోగొట్టుకోవడంతో తుకారం గేటు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు. తరువాత లీలావతి 2022 మార్చ్ 29 న గంగి మల్లేష్ కి అమ్మగా, ఆ స్థలంపై ఆయన కాంపౌండ్ వాల్ నిర్మించి తన ఆధీనంలో ఉంచుకున్నారు. కానీ గంగి మల్లేష్ ఆ ప్లాట్ కి సంబంధించి బెదిరింపు కాల్ రావడం తో గంగి మల్లేష్ కీసర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా, కేసు నమోదు అయ్యిందని సీఐ తెలిపారు.

ఈ కేసులో తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించాలని, ప్రధాన నిందితుడు నాంపల్లి ప్రభాకర్ రెడ్డి ఏ 1 కి వీరయ్య ఒరిజినల్ ప్లాట్ పేపర్ లు లభించడంతో తన సహచరులతో గుడిబాటి రమేష్ రెడ్డి ఏ 3, తుమ్మల మధుకర్ రెడ్డి ఏ 4 లు కలిసి అసలు యజమాని గంగాధర వీరయ్య కి బదులు మరో వ్యక్తిని ఏ 4 నచ్చు రామస్వామి ని అసలైన ఓనర్ గా చూపించి ఆ ప్లాట్ ని గుడిబాటి రమేష్ రెడ్డి ఏ 3 కి 2004 లో నఖిలీ రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం ఆ నకిలీ పత్రాల ఆధారంగా పలువురికి భూమిని విక్రయిస్తూ డబ్బులు సంపాదించారని సిఐ తెలిపారు. ఈ కేసులో ఏ 1 నాంపల్లి ప్రభాకర్ రెడ్డి, ఏ 3 గుడిబాటి రమేష్ రెడ్డి, ఏ 4 తుమ్మల మధుకర్ రెడ్డిలను 2026 ఏప్రిల్ 17న



అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు. మిగతా నిందితులు పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు. ఈ కేసు పై మరింత దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నారని సీఐ తెలిపారు

# రేపే మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మందమర్రి,మండల హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
ఈ నెల 19న తెలంగాణ మోడల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతుల ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 4.00 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లను telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. సూచించారు. విద్యార్థులు కేటాయించిన పరీక్ష కేంద్రం లో హాల్ టికెట్ లతో ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు.పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్, నీటి సీసా వెంట తీసుకొని అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

# కొండాపూర్‌లో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.50 వేల సహాయం



రంగారెడ్డి హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన శ్రీ మహ్మద్ సోహైల్ గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 50,000/- యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సీఎంఆర్ఎఫ్ - ఎల్ వో సి మంజూరి పత్రాన్ని గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారు, సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి గార్ల తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన గౌరవ్రాజ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు.
హెడ్డింగ్: కొండాపూర్‌లో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందజేత
న్యూస్: కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన శ్రీ మహ్మద్ సోహైల్ గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయగా, ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా 50,000 రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది.
ఈ సందర్భంగా సీఎంర్ఫ్ - ఎల్ వో సి మంజూరి పత్రాన్ని గౌరవ పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు, గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు గారు, సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి గార్లతో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.
ఈ సహాయం ద్వారా బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని స్థానిక నాయకులు తెలిపారు.

# అంసాన్ పల్లి వసురామ్ గిరిజన తండాలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్, అందరూ సద్వినియోగం చేసుకోవాలి.




మెదక్ జిల్లా :హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధిమెదక్ జిల్లా అంసాన్ పల్లి లోని వసురామ్ గిరిజన తండాలో ఆదివారం యతిన్ ట్రస్ట్ ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నాని ఆ సంస్థ యతిన్ ఫౌండేషన్ నిర్వాహకుడు మెగాపత్ రవి తెలిపారు.

ఈ సందర్భంగా మెగా వత్ రవి మాట్లాడుతూ వచ్చే ఆదివారం మెదక్ జిల్లాలోని వసురాం తాండలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ క్యాంపులో ప్రతి ఒక్కరు పాల్గొని తెలిపారు. బీపీ షుగర్ తదితర టెస్టులు నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



# ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ఇవ్వాలి

పాపన్నపేట,
ఉద్యోగ ఉపాధ్యాయులకువెంటనే పి ఆర్సీ ప్రకటించాలని తపస్ జిల్లా కోశాధికారి మంగ నరసింహులు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాపన్నపేట తాసిల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి తో పాటు పెండింగ్లో ఉన్న ఐదు డీఏ లను, హెల్త్ కార్డులను ఇవ్వాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసిరామ్, రమేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మ దహనం -పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నాగార్జునసాగర్ హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నాగార్జునసాగర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆయన దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు.లోక్ సభలో ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నాగార్జునసాగర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేయటం జరిగింది.ఈ నిరసన కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన ఎంపీ మీద చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చడం ద్వారా తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని, ఉనికిని,అమరవీరుల త్యాగాలను అవమానించారని,వేలాది మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలను అగౌరవపరిచేలా మాట్లాడటం తేజస్వి సూర్య అజ్ఞానానికి,అహంకారానికి నిదర్శనమని నందికొండ బీఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడ్డారు.తెలంగాణా రాష్ట్రం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సూర్య తేజస్వి వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హీరేకర్ రమేష్ జి,ఆదాసు విక్రం,పమ్మి జనార్ధన్ రెడ్డి, మహమ్మద్ గని,యాళ్ల విజయ్,సపావత్ చంద్రమౌళి నాయక్,కోడా విజయ్,అర్జున్ నాయక్,లక్ష్మణ్ నాయక్, శేఖరాచారి,మన్సూర్,రవి, నజీర్,భూయాకర్ శివ,పిట్ట సైదులు,దార రవి, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




నాగార్జునసాగర్ : తెలంగాణా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శి వాడపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బ్రాంచి అధ్యక్షురాలు కిరణ్ కుమారి కార్యదర్శి రాము నిర్వహణలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వశీ,ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన పీఆర్సీ,ఐదు డీ,ఏ లు పెండింగ్ లో ఉంచడం,రిలీజ్ చేయకపోవడం.సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయమని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి జీతాలు చెల్లించాలని,ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రాక్టు ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని రాష్ట్ర కార్యదర్శి వాడపల్లి శ్రీధర్ తెలియజేషారు.ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్ నాయక్,జోగేందర్, చక్రవర్తి,అనిత రాణి ఫిజియోథెరపీ డాక్టర్ సోమశేఖర్,వైద్యశాల సిబ్బంది నర్సింగ్ ఆఫీసర్స్ , పారామెడికల్ సిబ్బంది పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

# మున్సిపల్ చైర్ పర్సన్‌ను సన్మానించిన వార్డ్ సభ్యులు



మందమర్రి, హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ దంపతులను మండలం లోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం గద్దరాగడి లోని చైర్ పర్సన్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ప్రజలు బిఆర్ఎస్ సిపిఐ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినప్పటికి మంత్రి వివేక్ కుట్రపూరితంగా వ్యవహరించి ఎన్నికలను జరుగకుండా అడ్డుకొని గొడవలు సృష్టించి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు బిఆర్ఎస్, సిపిఐ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి ఆదిలాబాద్ జైలులో పెట్టారని వారు మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల కమిషన్, హై కోర్ట్ ను బిఆర్ఎస్ పార్టీ ఆశ్రయించడం తో తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించగా బిఆర్ఎస్ సిపిఐ కూటమి కి అధికారం దక్కిందన్నారు. క్యాతనపల్లి స్ఫూర్తితో త్వరలో జరుగనున్న ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజారిటీ స్థానాలు సాధించి జిల్లాలో గులాబీ జెండా ఎగురవేస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి -సాగర్, కుమ్మరి రవళి, కాసిపేట అశోక్, బిఆర్ఎస్ నాయకులు జునేని నారాయణరావు, సిద్ధం వెంకటస్వామి, సుద్దుల నరేందర్, కుమ్మరి వినోద్ లు పాల్గొన్నారు.


# హఫీజ్పేట్ డివిజన్ ప్రకాష్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక దృష్టి

రంగారెడ్డి హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈరోజు ఉదయం ఆయన స్వయంగా స్మశాన వాటికను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సాగర సంగం మరియు క్రిస్టియన్ సంఘం సభ్యుల విన్నపం మేరకు ఈ పర్యటన నిర్వహించబడింది. అభివృద్ధి పనుల అవసరాన్ని గుర్తించిన గౌతమ్ గౌడ్ గారు, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా ాజు ప్రతాప్ మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ కూడా పాల్గొని, స్మశాన వాటికలో చేపట్టాల్సిన పనులపై వివరాలు అందించారు.
ఈ కార్యక్రమంలో ప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షుడు చింతకింది పవన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ ముదిరాజు, బెనర్జీ, రాజారాం, ఆంజనేయులు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.



# డెడ్ స్టోరేజ్ లో నాగార్జునసాగర్ నీటిమట్టం

నాగార్జునసాగం హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ లో నీటి మట్టం రోజు రోజు కు డెడ్ స్టోరేజ్ స్థాయి కి చేరువవుతుంది.డెడ్ స్టోరేజ్ లెవెల్ కు కేవలం 17 అడుగులు దూరంలో ఉంది. పూర్తి స్థాయి 590 అడుగులు కాగా శుక్రవారం నీటి మట్టం 527 అడుగులకు చేరింది. ప్రస్తుతం 162.34 టీఎంసీ ల నీరు నిల్వగా ఉంది కాగా ఏఎమ్మార్పీ కి 1800 క్యూసెక్కులను విడుదల చేస్తుండగా మొత్తం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5231 క్యూసెక్కులు గా నమోదైంది.





## ఉద్యోగుల సమస్యలపై టీజీఈజేఏసీ ఆగ్రహం సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి నారాయణఖేడ్:
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.
రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, న్యాయబద్ధమైన డిమాండ్లు అమలుకు నోచుకోవడం లేదని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, మిగతా సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలను ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన లభించలేదని తెలిపారు.
ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాల్లో ఆర్డీఓలు, తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు.
ప్రధాన డిమాండ్లు:
జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు
రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్
హెల్త్ కార్డుల తక్షణ అమలు
సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ
2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు
పెండింగ్ డీఏల విడుదల
వీఆర్ఏల సమస్యల పరిష్కారం
ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పన
సాధారణ బదిలీల చేపట్టడం
ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా బేగం, టీజీఈజేఏసీ నాయకులు చంద్రశేఖర్, చంద్రకాంత్, వినయ్, రతన్, కిరణ్, జగదీశ్, రంజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతుసంగం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సంగారెడ్డి
తెలంగాణ రైతుసంగం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంగం నాయకులు గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రం కేకే భవన్ లో కరపత్రం విడుదల చేయటం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ అన్నంపెట్టే అన్నదాత తమ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.వ్యవసాయనికి ప్రభుత్వం సబ్సిడీలు పూర్తిగా తగ్గించిందని,ఎరువులు, విత్తనాలు, వ్యసాయ పెట్టుబడుల ఖర్చులు పెరిగి రైతులు దేశవ్యాప్తంగా 3.50 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.రైతాంగాన్ని రక్షించండి.. వ్యవసాయ రంగాన్ని కాపడాలని రైతు సంఘం ఉద్యమాలు నిర్వహిస్తుందని రైతు నల్ల చట్టాలకు వ్యతరేకంగా దేశ వ్యాప్తంగా రైతు సంఘం పోరాటం చేస్తున్నదని అన్నారు.విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టంతో వ్యవసాయం ప్రమాదంలో పడిందని,భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల పాల రైతులు, మొక్క జొన్న, సోయా, ఆలు ఇతర ఆహార ధాన్యాలు పండించే రైతులు తీవ్రంగా దెబ్బతింటారు. రైతు, వ్యవసాయం మరింత సంక్షోభంలో పడుతుందని అన్నారు.రైతంగ సమస్యలు చర్చించడం కోసం ఈ మహాసభ లు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభ లో రైతులు పాల్గొని జయప్రదం చేయాలనీ అన్నారు. కార్యక్రమం రైతు సంగం అధ్యక్షులు కె. రాజయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ సమస్యల సాధనకు నల్ల బ్యాడ్జిలతో నిరసన



రాయికోడ్ :ఏప్రిల్ 17 హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో శుక్రవారం నాడు టిజిఈ జెఏసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పిఆర్సి అమలు కోరుతూ సీపీఎస్ అంతం ఒపీఎస్ అమలు కోరుతూ ఉపాధ్యాయులు పాఠశాలల ప్రాంగాణాలలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒపీఎస్ అమలు చేసి చిత్త శుద్ధి చాటుకోవాలని అన్నారు.అనంతరం మండల తహసీల్దార్కు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జిల్లా బాద్యులు విజయ్ కుమార్,మండల శాఖ అధ్యక్షులు యాదవులు,కార్యదర్శి పాండురంగారెడ్డి,ఉపాధ్యాయులు ఖైరత్ ఆలీ,వినోద,శివ లక్ష్మి, జ్యోతి,నటరాజ్,రాజమల్లేశం, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత... ప్రమాదాల నివారణ

రోడ్డు ప్రమాదాలకు రెండు ప్రధాన కారణాలు
ఒకటి ఆగం రెండోది వేగం అంతేగాక మరెన్నో...
ఆలస్యంగా బయలుదేరడం..ఆందోళన చెందడం
ఆత్రుత అలసత్వం అలజడి తికమక తీరులెన్నో...
మనం మంచిగా పోతున్న..ఎదుటివారు అలానే?
మద్యం తాగి వాహనాలు నడపరాదు,సాగరాదు
నిద్ర వస్తే వాహనం నడపకుండా ఆపడం మంచిది
బైకుపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ విధిగా ధరించాలి
ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి
సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ఏ వాహనం నడపరాదు
కాలినడకన వెళ్తున్నప్పుడు ఫుట్ పాత్ పైనే నడవాలి
రోడ్డు దాటవలసి వచ్చినప్పుడు కుడి ఎడమలు చూడాలి
జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటితే మరి మంచిది
పశుపక్షాదులు కుక్కలు కోతులను గమనిస్తుండాలి
టర్నింగ్ ల దగ్గర అత్యంత జాగ్రత్తగా నడపాలి
అతివేగం ప్రమాదకరం అలా అని అతి నిదానం అంతే
రోడ్డు నియమాలు అందరం విధిగా పాటిద్దాం
మన వల్ల ఇతరులకు ఇతరుల వల్ల మనకు
ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహిద్దాం
ప్రాణం దండిది మనం నిండుగా జీవిద్దాం
కుటుంబంలో ఎవరికీ లోటు కలుగకుండా చూద్దాం
సురక్షితంగా అందరం గమ్యం చేరుదాం
సర్వేజనా సుఖినోభవంతుని కోరుదాం.

**కవి రచయిత,**
**గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,**
**ఎలికట్ట ఐలయ్య,**
**మం; చేర్యాల,**
**జిల్లా;సిద్దిపేట.**





## పిఆర్సి ,డి ఏ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఝరాసంగం ఎమ్మార్వో కు వినతిపత్రం**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఝరాసంగం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. పి ఆర్ సి మరియు డి ఏ లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరూతు తహసిల్దార్ ఝరాసంగం కి మెమొరాండం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దీ. విఠల్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుల వల్ల ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమాకాంత్, చంద్రశేఖర్, మల్లన్న, మురళీరెడ్డి, నాగన్నరాజశేఖర్ ,వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## పార్టీవ దేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పోరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం..



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధిజహీరాబాద్
మొగుడంపల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ నారాయణ మాతృమూర్తి మరణించిన విషయం తెలిసి ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయకులు యస్.గోపాల్,జి.మల్లేశం,మల్ శెట్టి,పవన్ రాథోడ్, మేఘనాథ్,తదితరులు ఉన్నారు

## జహీరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఉచిత ఐ వి ఎం సంతానలేమి శిబిరం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధిజహీరాబాద్
జహీరాబాద్ పట్టణంలోని రత్నమాల భవనం లో ఉన్న మెడెక్స్ డయాగ్నస్టిక్ సెంటర్‌లో శుక్రవారం చెన్నై ఫెర్టిలిటీ సెంటర్, మాధాపూర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత ఐ వి ఎం (సంతానలేమి) శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరానికి చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ నుండి మొత్తం 10 మంది నిపుణుల బృందం పాల్గొని సేవలందించారు. శిబిరాన్ని ప్రముఖ వైద్య నిపుణురాలు డా. కొండిసెట్టి మాధురి, ఎం బి బి ఎస్, ఎం ఎస్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ నాయకత్వంలో నిర్వహించారు.ఈ శిబిర నిర్వహణలో మార్కెటింగ్ మేనేజర్ ఎస్. ఉమేష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. స్థానిక వైద్యులు మరియు ప్రజలతో సమన్వయం చేస్తూ శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో ఆయన సేవలు ముఖ్యంగా నిలిచాయి.ఈ శిబిరానికి 50 మందికి పైగా సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న రోగులు హాజరై తమ సమస్యలకు సంబంధించి వైద్య సలహాలు, పరీక్షలు మరియు చికిత్సా మార్గదర్శకాలు పొందారు. రోగులు చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ వైద్య బృందంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, సానుకూల స్పందనను తెలియజేశారు.చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు అనుభవజ్ఞులైన వైద్యుల సహాయంతో 90% వరకు విజయవంతమైన చికిత్స ఫలితాలను సాధిస్తున్నదని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సంతానలేమి సమస్యలపై అవగాహన పెంచడం మరియు ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జహీరాబాద్
ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ కార్యాలయం ఏవో కు వినతి పత్రం అందజేశారు. జూన్ రెండవ తేదీ నాటికి పి ఆర్ సీ అమలు పెండింగ్ డి. ఏ విడుదల ,రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ , సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ, 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసత్వ సమస్య, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు తదితర సమస్యలపై మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ గాన్సీ రామ్ కు టీజీఈ జేఏసీ తరపున వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టి పి టి ఎఫ్ నాయకులు బిచ్చయ్య,వినయ పాటిల్,నర్సిములు, జగదీశ్వరయ్య, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## 12వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం

### రెండు బోరుబావులను ఏర్పాటు చేసిన కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సదాశివపేట
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు మున్సిపల్ జెన్రల్ ఫండ్ నిధులతో స్థానిక ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఆమె, వెంటనే స్పందించి 12 వ వార్డు నందు నూతనంగా రెండు కొత్త బోరుబావులను వేయించారు.
ఈ బోరుబావి ఏర్పాటు ద్వారా వార్డు ప్రజలకు శు ద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం జరుగుతుందని దీనితో వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఒక పెద్ద ఉపశమనంగా మారింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదా శివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని బోరుమోటారుకు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోరుమోటారును స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, వార్డు ప్రజలు కర్ణం నరసింహాచారి, మన్నె విజయ్ యాదవ్, మన్నె మనోహర్, నల్ల అంజమ్మ, నీలి మల్లమ్మ, మాదాసు నరేష్, మడుపతి కిరణ్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, అంజి గౌడ్, తాలెల్మ రాము, అఖిల్, సోమ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

